క్లుప్తంగా

జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపిక


లావణ్య

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని అంజలిపురం గ్రామానికి చెందిన గొర్రె లావణ్య గురువారం ప్రకటించిన గ్రూప్–4 ఫలితాల్లో ప్రతిభ కనబరిచి రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైంది. కాగా వ్యవసాయ కుటుంబంలో జన్మించిన లావణ్య ఇప్పటికే పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికై శిక్షణ పొందుతోంది. ఈ సందర్భంగా ఆమెను పలువురు గ్రామపెద్దలు అభినందించారు.

15, 18 తేదీల్లో కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలో మండలాల నూతన కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు డిసెంబర్ 15, 18 తేదీల్లో నిర్వహించనున్నట్లు అడహక్ కమిటీ చైర్మన్ భూలోకరావు, కన్వీనర్ కర్తయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వ తేదీన గరిడేపల్లిలో మధ్యాహ్నం 3 గంటలకు, నేరేడుచర్లలో 4 గంటలకు, పాలకవీడులో సాయంత్రం 6 గంటలకు ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. 18న చింతలపాలెంలో ఉదయం 8 గంటలకు, మేళ్లచెరువులో 10 గంటలకు, మఠంపల్లిలో మధ్యాహ్నం 12:30 గంటలకు, హుజూర్‌నగర్‌లో సాయంత్రం 3 గంటలకు మండల కమిటీల ఎన్నికలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.

కల్చరల్ కాంపిటీషన్‌లో ప్రథమ స్థానంలో అఖిల



గరిడేపల్లి : సిరిసిల్ల లోని బాబు జగ్జీవన్‌రామ్ అగ్రికల్చర్ కాలేజీలో మంగళవారం నుంచి గురువారం వరకు నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ 9వ ఇంటర్ కాలేజ్ కల్చరల్ అండ్ లిటరసీ కాంపిటీషన్‌లో గరిడేపల్లి మండలం కొండాయిగూడెం గ్రామానికి చెందిన మల్లికంటి అఖిల సోలో, గ్రూప్ డ్యాన్స్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచింది. త్వరలో జాతీయ స్థాయిలో మీట్‌లో కూడా పాల్గొనే అవకాశం ఉందని ఆమె తెలిపింది. ఈ సందర్భంగా అఖిలను పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కుటుంబసభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడిగా చిర్రా శ్రీనివాస్



మునగాల : తెలంగాణ రాష్ట్ర మాదిగ జేఏసీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా మునగాల మండలం కలకోవ గ్రామ మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్ నియమితులయ్యారు. శుక్రవారం కోదాడలో జరిగిన ఓ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి రవి.. చిర్రా శ్రీనివాస్‌కు నియామక పత్రం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా చిర్రా శ్రీనివాస్ మునగాలలో విలేకరులతో మాట్లాడుతూ మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాడుతామన్నారు. తనను జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, సంఘం రాష్ట్ర నాయకులు కొండమీది గోవిందరావు, బెజవాడ శ్రావణ్‌కు చిర్రా శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రామ్ సైదులు, శ్రీలం మట్టమ్మ ఇటీవల మృతి చెందారు. శుక్రవారం మృతుల కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కొప్పుల సైదిరెడ్డి, కేఎల్ఎన్‌రెడ్డి, కడియం వెంకట్‌రెడ్డి, కృష్ణనాయక్, ప్రమీల, వెంకటరమణారెడ్డి, ఎల్గూరి సత్యనారాయణరెడ్డి, బేత శివారెడ్డి, వీరమల్ల సుందరయ్య, దస్తగిరి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలం దొండపాడులో 11 కేవీ లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఆకట్టుకున్న ముక్కోడు నాటిక

నడిగూడెం : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ప్రదర్శించిన ముక్కోడు నాటిక ఆకట్టుకుంది. నేటి సమాజంలో స్వార్థం పెరగడం, తోటి మనిషికి ఆపద వస్తే ఆదుకోకపోవడం వంటి వాటిపై ముక్కోడు నాటిక ద్వారా పలు సన్నివేశాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్.వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు


మేళ్లచెరువు : శివాలయంలో దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు


హుజూర్‌నగర్ : పార్వతీ భీమలింగేశ్వరస్వామి ఆలయంలో జ్వాలా తోరణం వెలిగిస్తున్న భక్తులు

మేళ్లచెరువు : కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో పుణ్యావచనం, పంచామృతాభిషేకాలు, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. స్వామివారికి విశేష అలంకరణ, ఆశీర్వచనాలు, శాంతి కల్యాణం జరిపారు. ఉదయం, సాయంత్రం వేళ భక్తులు ఆలయంలో కార్తీకదీపాలు వెలిగించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం మకర తోరణం, జ్వాలాతోరణం నిర్వహించారు. కార్యక్రమంలో మేనేజర్ కొండారెడ్డి, అర్చకులు శివ విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జి పూజలు..

శివాలయంలో హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎం.సందేశ్‌కుమార్ పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ఈఓ కొండారెడ్డి, అర్చకులు శాలువాలతో సత్కరించారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో..

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి తరలివచ్చిన తెలుగు రాష్ట్రాల భక్తులు పవిత్ర కృష్ణానదిలో పుణ్య స్నానాలు ఆచరించి నది ఒడ్డున గల ప్రహ్లాద, మార్కండేయ స్నాన ఘట్టాల్లో కార్తీక దీపాలు వెలిగించి కృష్ణానదిలో వదిలిపెట్టారు. నదీమతల్లికి పసుపు, కుంకుమ, గాజులు, పూలతో వాయనం సమర్పించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా శివాలయంలో శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. అర్చకులు కృష్ణానదికి హారతి ఇచ్చారు. భక్తులకు అన్నదానం చేశారు. భక్తులకు వివిధ కులాల అన్నదాన సత్రాల వారు భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.


మఠంపల్లి : మట్టపల్లి ఆలయంలో స్వామివారి దర్శనానికి క్యూలైన్‌లో నిల్చున్న భక్తులు


గరిడేపల్లి : కీతవారిగూడెంలోని శివాలయం ఆవరణలో..

సత్రంలో సకలజనులకు అన్నదానం

మఠంపల్లి : మట్టపల్లి క్షేత్రంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలకు తరలివచ్చిన తెలుగు రాష్ట్రాల భక్తులకు స్థానిక రెడ్డి నిత్యాన్నదాన సత్రంలో వేలాదిమంది సకల జనులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సత్రం కమిటీ అధ్యక్షుడు సాముల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. ఈ ఏడాది వేడుకలకు భారీగా భక్తులు రావడంతో రెడ్డి కులస్తులకు మాత్రమే కాకుండా, సకల జనులకు అన్నదానం చేసినట్లు పేర్కొన్నారు. సత్రం కార్యదర్శి నాగిరెడ్డి సభ్యులు చౌదరిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, బ్రహ్మారెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, అంజన్‌రెడ్డి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సోమప్ప ఆలయంలో..

నేరేడుచర్ల : కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం పట్టణం, మండలంలోని శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. భక్తులు తెల్లవారుజాము నుంచే పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాల్లో కార్తీక దీపాలు వెలిగించారు. మండలంలోని సోమప్ప ఆలయం, దిర్శించర్లలోని శివాలయం, అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ, శ్రీనివాసశాస్త్రి, ఫణికుమారశర్మ ప్రత్యేక పూజలు చేశారు.

సంగమేశ్వరాలయంలో మల్లయ్యయాదవ్ పూజలు

మోతె : కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలోని కూడలి గ్రామంలో గల శ్రీసంగమేశ్వర ఆలయంలో శుక్రవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పానుగోటి నర్సింహారావు, నాయకులు పల్సు మల్సూర్, సంగెం లింగయ్య, వీరునాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.


నేరేడుచర్ల : అన్నపూర్ణేశ్వర ఆలయంలో..


మఠంపల్లి : మట్టపల్లి ఆలయం వద్ద కృష్ణానదికి హారతి ఇస్తున్న అర్చకులు


మోతె : సంగమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే


చిలుకూరు : నారాయణపురంలోని శివాలయంలో..


కోదాడరూరల్ : వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో దీపారాధనలో పాల్గొన్న మహిళలు


మఠంపల్లి : రెడ్డి నిత్యాన్నదాన సత్రంలో అన్నదానం చేస్తున్న దాతలు, కమిటీ సభ్యులు


మునగాల : శ్రీరామలింగేశ్వర హనుమాన్ ఆలయంలో..


నడిగూడెం : రామాలయంలో

ఆలయానికి వెండి కిరీటాలు బహూకరణ

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : కార్తీ పౌర్ణమిని పురస్కరించుకుని చింతలపాలెం మండల కేంద్రంలోని శ్రీగోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌కు చెందిన బిక్కనూరి రాకేష్, నవ్య దంపతులు, కుమారులు భద్ర, జైకుమార్‌లు రెండు వెండి కిరీటాలను స్వామివారికి శుక్రవారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దాతలను ఆలయ పాలకవర్గ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో పూజారి నాగార్జునవు రామాచారి, ఆలయ చైర్మన్ నెమ్మోజు గురు బ్రహ్మచారి, భక్తులు పాల్గొన్నారు.


వెండి కిరీటాలు అందజేస్తున్న దాతలు

శబరిమల యాత్రికులకు ప్రత్యేక బస్సులు


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ డీఎం శ్రీహర్ష

కోదాడరూరల్ : శబరిమల యాత్రికులతో పాటు భక్తుల తీర్థయాత్రలకు కోదాడ ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సుల సౌకర్యం కల్పిస్తున్నామని డీపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బస్సులు కావాల్సిన వారు ముందస్తుగా బుకింగ్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అన్నదాత చల్లా శ్రీనివాస్, నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, మాలధారులు ఉన్నారు.

అయ్యప్ప సన్నిధానంలో అన్నదానం

మునగాల : మండల కేంద్రం శివారులోని అయ్యప్ప ఆలయం ఆవరణలో శుక్రవారం 170 అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ చైర్మన్ తడకమళ్ల శ్రీను గురుస్వామి, గురుస్వాములు మండవ శేషయ్య, వల్లోజు వెంకన్న, బొబ్బిలి సంజీవరెడ్డి, కొమ్ము ఈదారావు, తంగెళ్ల సాంబశివరావు, అయ్యప్పమాలధారులు పాల్గొన్నారు.

శ్రీరామలింగేశ్వర హనుమాన్ ఆలయంలో..

మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ తూముల వీరస్వామి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు ఉప్పుల జానకిరెడ్డి, పెనుగొండ దుర్గాప్రసాద్, పెనుగొండ చలపతి, నల్లపాటి నాగేశ్వరరావు, కాసర్ల కోటేశ్వరరావు, గంధం సైదులు, చక్కా కిశోర్, ఆలయ ప్రధాన కార్యదర్శి గంధం అంజయ్య, సభ్యులు పాల్గొన్నారు.

పశుగణనను పకడ్బందీగా నిర్వహిద్దాం


పశుగణనను పరిశీలిస్తున్న డాక్టర్ పెంటయ్య

కోదాడరూరల్ : పశుగణనను పకడ్బందీగా నిర్వహించాలని కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో నిర్వహించిన పశుగణన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటికి తిరిగి వాస్తవ గణనను మాత్రమే పశుధాన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ఆవులు, గేదెలు, జీవాలతో పాటు కోళ్లు, కుక్కలు వంటి మొత్తం 16 జాతుల వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు సర్వే కొనసాగుతుందని ప్రజలు సహరించాలని కోరారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ మధు, జేవీఓ అరుణ, సిబ్బంది ప్రశాంత్, చంద్రకళ, సాగర్ ఉన్నారు.

యువత మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దు

నడిగూడెం : యువత మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని ఎస్ఐ జి.అజయ్‌కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సైబర్ నేరాల నియంత్రణ, మత్తు పదార్థాలతో అనార్థాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువత గంజాయి, గుట్కాలకు అలవాటై అనారోగ్యం పాలవుతున్నారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ అడిగితే చెప్పవద్దన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కళా బృందం ఆటపాటలతో అవగాహన కల్పించడం ఆకట్టుకుంది. పోలీసు సిబ్బంది, గ్రామపెద్దలు, కళా బృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్య, నాగార్జున, గురులింగం, కృష్ణచారి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్ఐ అజయ్‌కుమార్

గ్రూప్–3కి సర్వం సిద్ధం

- ఆది, సోమవారం పరీక్షలు
- కోదాడలో 20 సెంటర్లు ఏర్పాటు
- హాజరుకానున్న 7592 మంది అభ్యర్థులు

కోదాడ : పట్టణ పరిధిలో ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించబోయే గ్రూప్– 3 పరీక్షల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కోదాడ పట్టణంలో 20 సెంటర్లను ఏర్పాటు చేశారు. వాటిలో 7,592 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. రెండు రోజుల పాటు జరిగే పరీక్షలను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల వద్దకు గంట ముందే చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోరని నిర్వాహకులు చెబుతున్నారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం 22 మంది పరిశీలకులను, 160 మంది ఇన్విజిలేటర్లను నియమించారు.

సెంటర్	అభ్యర్థులు
అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల, అనంతగిరి	840
ఎస్వీ డిగ్రీ కళాశాల, భవానీ నగర్	240
సన ఇంజనీరింగ్ కళాశాల, శ్రీరంగాపురం	600
ఎస్వీ జూనియర్ కళాశాల, నయానగర్	288
శ్రీమేధ సూసైన్స్ కళాశాల, ఉత్తమ్ పద్మావతినగర్	192
వాగ్దేవి కళాశాల, గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక	288
గేట్ ఇంజనీరింగ్ కళాశాల, కట్టకొమ్ముగూడెం	811
ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్, నయానగర్	288
బాలికల పాఠశాల, అజాద్‌నగర్	240
సుగుణ జూనియర్ కళాశాల, నయానగర్	240
తేజ పార్మసీ కళాశాల, బస్టాండ్ వెనుక	240
మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, చిలుకూరు	672
కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, అనంతగిరి రోడ్డు	576
ఎంఎస్ కళాశాల, బస్టాండ్ వెనుక	240
శ్రీచైతన్య స్టార్ బ్రాంచ్, చందర్‌రావు ఇంటి వద్ద	360
త్రివేణి డిగ్రీ కళాశాల, గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర	336
కేఆర్ఆర్ జూనియర్ కళాశాల, బాలాజీనగర్	216
సీసీ రెడ్డి కాన్వెంట్, ఖమ్మం క్రాస్ రోడ్డు	288
కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల, బాలాజీనగర్	421
బాలుర ఉన్నత పాఠశాల, బస్టాండ్‌ఎదురుగా	216
మొత్తం	7,592

అభ్యర్థులు గంట ముందే చేరుకోవాలి

కోదాడలో గ్రూప్–3 పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసుకోవాలి. పరీక్షా కేంద్రానికి గంట ముందుగానే చేరుకోవాలి. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, వైద్య సదుపాయం అందుబాటులో ఉంటుంది.

– సీహెచ్. సూర్యనారాయణ, కోదాడ ఆర్డీఓ

స్వచ్ఛంద సంస్థలు సమాజాభివృద్ధికి పాటుపడాలి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి


కోదాడ : మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ : స్వచ్ఛంద సంస్థలు సమాజాభివృద్ధికి పాటుపడాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి కోరారు. గీత ఆచార్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగాకుట్టుమిషన్ శిక్షణ పొందిన మహిళలకు శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు అందజేసి మాట్లాడారు. మహిళల కోసం గీత ఆచార్య ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందించారు.

కాటమయ్య కిట్లు పంపిణీ

గీత కార్మికుల రక్షణ కోసం ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షణ కిట్లను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి కోరారు. శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 76 మంది గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం నాయకుడు కేఎల్ఎన్ ప్రసాద్, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషిచేస్తా: ఎమ్మెల్యే

అనంతగిరి : ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలోని శ్రీహరిహర అయ్యప్ప ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొండపల్లి మురళీకృష్ణ.. ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కొండపల్లి వాసు, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, డేగ కొండయ్య, వాయిలసింగారం మత్స్య సొసైటీ చైర్మన్ కంటు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.


అనంతగిరి : హరిహర అయ్యప్ప ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి

చిర్రా సైదులు మృతి బాధాకరం

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రంలో ఇటీవల విద్యుదాఘాతంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిర్రా సైదులు (55) మృతి చెందారు. శుక్రవారం సైదులు కుటుంబాన్ని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సైదులు మృతి బాధాకరమని ఆమె అన్నారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, జిల్లా అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, మండల అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, మండల నాయకులు ఎలక నరేందర్‌రెడ్డి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లేపల్లి శ్రీనివాస్, కొలిశెట్టి నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రాక్షస పాలనపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు


విలేకరులతో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి, చిత్రంలో నాయకులు

నేరేడుచర్ల : తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రాక్షస పాలన కొనసాగుతోందని, రాక్షస పాలనను ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్రమ కేసులు పెట్టించి జైలుకు పంపిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి తన సొంత నియోజకవర్గంలో 1350 ఎకరాలు ప్రజల భూములను బలవంతంగా తీసుకొని తన అల్లుడు పేరిట ఫార్మా కంపెనీ పెట్టించేందుకు చూస్తున్నారని ఆరోపించారు. ఇటీవల లగచర్లలో జరిగిన దాడిలో 72 మందిని అరెస్ట్ చేస్తే సీఎం అన్న తిరుపతిరెడ్డి ఫోన్‌కాల్‌తో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 21 మంది నాయకులపై అక్రమ కేసులను పెట్టారని, కాంగ్రెస్ నాయకులను మాత్రం వదిలి వేశారని అన్నారు. రైతులు తమ భూములు తమకే కావాలని స్వచ్ఛందంగా ఆందోళన చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని బీఆర్ఎస్ పార్టీపై బురద జల్లుతుందని అన్నారు. సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, చెన్నబోయిన సైదులు, చిత్తలూరి సైదులు, యల్లబోయిన లింగయ్య, సైదిరెడ్డి, కడియం వెంకట్‌రెడ్డి, జక్కుల నాగేశ్వర్‌రావు, మార్కెండేయ, కేఎల్ఎన్ రెడ్డి, అనంతు శ్రీను, నవీన్, పిచ్చిరెడ్డి, శ్రీనివాస్, గురువయ్య, నాగార్జున, భరత్ తదితరులు ఉన్నారు.

సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలి


మోతె : మహాసభల కరపత్రం ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

మేళ్లచెరువు : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 29, 30, డిసెంబర్ 1న నిర్వహించే సీపీఎం తృతీయ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన చింతలపాలెం, మేళ్లచెరువు మండల కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శులు వట్టెపు సైదులు, సుందరమోశ్వరరెడ్డి, మురళి, పుల్లయ్య, జానివియా, సైదులు, ఆనంద్, అచ్చుతరావు, స్వామి, అశోక్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహాసభల కరపత్రం ఆవిష్కరణ

మోతె : సూర్యాపేటలో ఈ నెల 29న జరిగే సీపీఎం తృతీయ మహా సభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు కోరారు. శుక్రవారం మోతె మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో సీపీఎం జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టరీ మండల కార్యదర్శి ముల్కూర్ గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, నాగం మల్లయ్య, లచ్చిరాం, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి

మునగాల : వరి ధాన్యానికి గిట్టు బాటు ధర కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు గంధం సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మ్యాచర్ సాకుతో ధాన్యం కొనకపోవడంతో రైతులు దళారులకు తక్కువ ధ విక్రయించి నష్టపోతున్నారని తెలిపారు. మిల్లర్లు కూడా పచ్చిధాన్యానికి మద్దతు ధర ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సైదులు ప్రభుత్వాన్ని కోరారు.